సాక్షి అనంతపురం

మంగళవారం ౹ 3 ౹ జనవరి ౹ 2023



వ్యవసాయ డివిజన్ల విస్తరణ

పాలనా సౌలభ్యం కోసం అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలుగా వ్యవసాయ శాఖ సబ్ డివిజన్లు ఏర్పాటయ్యాయి. 8లో



టమాట కిలో రూ.13.50

అనంతపురంలోని కక్కలపల్లి మండీలో సోమవారం కిలో టమాట గరిష్టంగా రూ.13.50, కనిష్ట ధర రూ.5.50 పలికింది.

గరిష్టం/కనిష్టం
32.1°/14.5°

జిల్లా అంతటా సోమవారం చలి వాతావరణం కొనసాగింది. పగటి ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. రాత్రి ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గాయి.

న్యూస్‌రీల్

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి



విద్యార్థినులతో కలసి భోజనం చేస్తున్న సమగ్ర శిక్ష ఏపీసీ తిలక్ విద్యా సాగర్

కూడేరు: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సమగ్ర శిక్ష ఏపీసీ తిలక్ విద్యా సాగర్ కేజీబీవీ విద్యార్థినులకు సూచించారు. సోమవారం రాత్రి ఆయన కూడేరు కేజీబీవీని తనిఖీ చేశారు. పిల్లలతో కలిసి భోజనం చేసి.. నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం రుచికరమైన భోజనం వడ్డించాలని ప్రత్యేక అధికారి ఉమాదేవిని ఆదేశించారు. తర్వాత సిబ్బంది, పిల్లల హాజరు రిజిష్టర్లను తనిఖీ చేశారు. ప్రభుత్వ బడుల్లో చదివిన ఎందరో ఉన్నత స్థాయికి చేరుకున్నారని, అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని బాగా చదవాలని సూచించారు.

ఏడీఏ అక్రమాలపై నేటి నుంచి విచారణ

కణేకల్లు: కణేకల్లు అగ్రికల్చర్ ఫాంలో పూర్వ ఏడీఏ సనావుల్లా అక్రమాలకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై మంగళవారం నుంచి విచారణ చేయనున్నారు. పదేళ్ల నుంచి ఇక్కడ ఫాంలో ఏడీఏగా పని చేసిన ఆయన సరైన రికార్డులు నిర్వహించకుండా ఇష్టానుసారంగా నిధులు ఖర్చు చేసినట్లు ఆరోపణలున్నాయి. అంతేకాక ఫాం బకాయిపడిన రూ.1.18 కోట్ల సొమ్మును ప్రభుత్వం ఇటీవల వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా 24 మందికి రూ.78.36లక్షలు చెల్లించింది. ఈ 24 మందితోనూ ఏడీఏ కుమ్మక్కై ఆ నిధుల్లో సగం డబ్బు తన ఖాతాలకు మళ్లించుకున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో వ్యవసాయశాఖ కమిషనర్ అక్రమాలపై విచారణ చేసేందుకు ఐదుగురు సభ్యులతో కూడిన ఆడిట్ బృందాన్ని నియమించారు. చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో ఐదుగురు అధికారులు అగ్రికల్చర్ ఫాంలో పదేళ్ల రికార్డులను పరిశీలించనున్నారు. బకాయిదారులను కూడా విచారించనున్నారు.

ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి

అనంతపురం అర్బన్: అన్ని శాఖల ఉద్యోగులకు ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. వివిధ అంశాలపై కలెక్టర్ సోమవారం కలెక్టరేట్ నుంచి జిల్లా, డివిజన్, మండల, మునిసిపల్‌స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ శాఖల ఉద్యోగులందరూ ముఖ ఆధారిత హాజరు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. నమోదులో ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పింఛను రూ.2,750కి పెంచిన క్రమంలో మంగళవారం జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్న కార్యక్రమాలకు సచివాలయాలు, ఆర్‌బీకేల వద్ద ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. గర్భిణులు తప్పనిసరిగా అంగన్‌వాడీ సెంటర్లలో భోజనం చేసేలా ఐసీడీఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సచివాలయ, ఆర్‌బీకే, వెల్‌నెస్ సెంటర్లు, చెత్త నుంచి సంపద కేంద్రాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో జెడ్పీ సీఈఓ భాస్కర్ రెడ్డి, హౌసింగ్ పీడీ కేశవనాయుడు, డీఆర్‌డీఏ పీడీ నరసింహారెడ్డి, పీఆర్ ఎస్ఈ భాగ్యరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్‌బాషా, డ్వామా పీడీ వేణుగోపాల్‌రెడ్డి, ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు ఆర్డీటీ తోడ్పాటు



శిక్షణ పూర్తి చేసిన మహిళలతో డైరెక్టర్లు విశాల ఫెర్రర్, మల్లారెడ్డి, దోరిన్‌రెడ్డి

అనంతపురం సప్తగిరి సర్కిల్: మహిళా సాధికారతకు ఆర్డీటీ తోడ్పాటునందిస్తుందని ఆ సంస్థ ఉమెన్ ఎంపవర్‌మెంట్ డైరెక్టర్ విశాల ఫెర్రర్ తెలిపారు. నగర శివారులోని ఏఎఫ్ ఎకాలజీ సెంటర్‌లో ఆటో డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సోమవారం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మల్లారెడ్డి, డోరిన్‌రెడ్డితో కలిసి విశాలఫెర్రర్ మాట్లాడుతూ వచ్చిన ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకుని జీవితంలో స్థిరపడాలన్నారు. మహిళలు పురుషులతో సమానంగా అభివృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.



అనంతపురంలో భక్తులకు దర్శనమిచ్చిన లక్ష్మీ చెన్నకేశవస్వామి



అనంతపురంలోని పాతూరు లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో పోటెత్తిన భక్తులు



తాడిపత్రిలో గరుడ వాహనంపై ఊరేగుతున్న చింతల వేంకటరమణస్వామి

వైభవంగా ముక్కోటి ఏకాదశి

జిల్లాలో సోమవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. ఆదివారం రాత్రి నుంచే క్యూ లైన్లకు చేరుకున్నారు. ఏకాదశి గడియలు ప్రవేశించగానే తెల్లవారు జామున పెన్నహోబిలం లక్ష్మీనృసింహ ఆలయం, అనంతపురం లక్ష్మీచెన్నకేశవ స్వామి, వేంకటేశ్వరస్వామి, తాడిపత్రి చింతల వేంకటరమణస్వామి, రాయదుర్గం ప్రసన్న వేంకటరమణస్వామి తదితర ప్రముఖ ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. వైకుంఠవాసుడిని దర్శించుకుని భక్తులు తరించారు. - సాక్షి నెట్‌వర్క్



అనంతపురం ఆర్‌ఎఫ్ రోడ్డు వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద క్యూ

మదిలో అలజడి

అదృశ్య ఒరవడి



- ❒ టీనేజీ వయసులో పక్కదారి ❒ ప్రేమ పేరుతో ఇళ్లు వదిలి వెళ్తున్న వైనం
- ❒ యువతపై సామాజిక మాధ్యమాల దుష్ప్రభావం ❒ జిల్లాలో పెరుగుతున్న 'అదృశ్యం' కేసులు

- అనంతపురంలోని కోవూరు నగర్‌కు చెందిన 17 ఏళ్ల రమాదేవి (పేరు మార్చాం) మూడు నెలల కిందట ఇంటినుంచి వెళ్లిపోయింది. ఈ అమ్మాయితో పాటు ఇంటికి సమీపంలో పరిచయమున్న అబ్బాయి కనిపించలేదు. అమ్మాయి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇప్పటికీ ఆ అమ్మాయి జాడమాత్రం తెలియరాలేదు.
- కళ్యాణదుర్గంలో ఇంటర్ చదువుతున్న 16 సంవత్సరాల స్వర్ణలత (పేరు మార్చాం) ఏడాది కిందట ఇంట్లోంచి వెళ్లిపోయింది. కాలేజీలో పరిచయమున్న అబ్బాయితో వెళ్లిందని పోలీసులు నిర్ధారించారు. కానీ ఇప్పటికీ అమ్మాయి ఎక్కడుందో తెలియడం లేదు. తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతంగా మారింది.

సాక్షి ప్రతినిధి, అనంతపురం: 'ప్రేమ కోసమై వలలో పడెనే పాపం పసివాళ్లు.. అయ్యో పాపం పసివాళ్లు' అన్న సినీ గేయ రచయిత మాటలు నిజమే అవుతున్నాయి. బాగా చదువుకుంటూ పాఠాలు కంఠస్తం పట్టి పరీక్షల్లో ఫస్ట్ క్లాసులో పాసయ్యేవారిలో.. ఉన్నట్టుండి ఏదో కలవరం. తెలిసీ తెలియని వయసులో సంఘర్షణ. ఇంకేముంది 'ప్రేమ' అనే ఆకర్షణలో ఇరుక్కోవడం.. సాఫీగా సాగుతున్న చదువుకు ఫుల్‌స్టాప్ పెట్టేయడం.. ఇంటి నుంచి వెళ్లిపోవడం! ఇదీ చాలామంది అమ్మాయిలు, అబ్బాయిల పరిస్థితి. స్మార్ట్‌ఫోన్ వచ్చాక సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకుని పరిచయాలు విస్తృతమవుతున్నాయి. వ్యక్తిగత విషయాలూ పంచుకుంటున్నారు. ఒకరి గురించి ఒకరు పూర్తిగా తెలుసుకోకుండానే పైపై ఆకర్షణకు పడిపోతున్నారు. ఇళ్ల నుంచి వెళ్లిపోయి కెరీర్ నాశనం చేసుకుంటున్నారు.

యువతే అధికం

ఇంటర్మీడియట్ చదువుతున్న లేదా అప్పుడే పూర్తి చేసుకున్న అమ్మాయిలు, అబ్బాయిల పరిచయం క్రమేపీ ఆకర్షణకు దారి తీస్తోంది. తెలిసీ తెలియని వయసులో కలిగిన ఆకర్షణ, ఇష్టాన్ని 'ప్రేమ' అని పొరబడుతున్నారు. చదువు పూర్తి చేయకుండా, ఉద్యోగం రాకుండానే వైవాహిక జీవితంలోకి అడుగు పెట్టాలని తహతహలాడుతున్నారు. అయితే వీరి నిర్ణయాన్ని సమాజం ఒప్పుకోదని, తల్లిదండ్రులు వ్యతిరేకిస్తారని తెలిసీ ఇళ్లు వదిలి వెళ్లిపోతున్నారు. ఈ క్రమంలో కొందరు రాష్ట్ర సరిహద్దులు దాటుతున్నారు. జిల్లాలో లేదా రాష్ట్రంలో ఏ మూల ఉన్నా దొరికిపోతామనే భయంతో ఇలా చేస్తున్నారు. మేజర్లు అయ్యాక పెళ్లి చేసుకుని తిరిగి స్వస్థలాలకు చేరుకుంటున్నారు.

ఏ వయసు వారంటే..

గడిచిన ఏడాది ఇంటి నుంచి వెళ్లిపోయిన అమ్మాయిలు (15 నుంచి 25 ఏళ్లలోపు) జిల్లాలో 482 మంది ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసులు నమోదు చేశారు. వీరిలో 85 మంది జాడ ఇప్పటికీ తెలియరాలేదు. అబ్బాయిల మిస్సింగ్ కేసులూ ఇంతే. 25 ఏళ్ల వయసులోపు వారే ఎక్కువగా ఇంటి నుంచి వెళ్లిపోతున్నారు. గడిచిన ఏడాదిలో 18 ఏళ్లలోపు వారు 26 మంది, 25 ఏళ్లలోపు వారు 41 మంది మిస్సింగ్ అయినట్లు పోలీసు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. వీరిలో 14 మంది జాడ లేదు.

- ఇక 40 ఏళ్ల పైబడిన తర్వాత వెళ్లిపోతున్న వారిలో ఎక్కువగా మానసిక రుగ్మతలు ఉన్నట్టు తెలుస్తోంది. వైవాహిక, ఆర్థిక బాధలతో మానసికంగా కుంగిపోయి ఇళ్ల నుంచి వెళ్లిపోతున్నారు.

ఇతర రాష్ట్రాలకు వెళుతున్నారు



అమ్మాయిలు చాలామంది అబ్బాయిలతో కలిసి ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు. దీంతో వారి జాడ తెలుసుకోవడం కష్టమవుతోంది. రెండు, మూడేళ్లు అక్కడే ఉండి మేజర్ అయ్యాక జిల్లాలోకి అడుగుపెడుతున్నారు. – ఫక్కీరప్ప, ఎస్పీ

మొబైల్ ఫోన్ల వల్లే..



చాలామంది టీనేజర్లు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం వంటి సామాజిక మాధ్యమాలకు అలవాటు పడి పక్కదారి పడుతున్నారు. దీన్నే ఎమోషనల్ డిపెండెన్సీ అంటారు. ఏవో మంచి మాటలు చెబితే పడిపోతారు. దీనివల్ల ఎక్కువగా అమ్మాయిలే బాధితులుగా మిగులుతున్నారు.

– డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్, మానసిక వైద్యనిపుణులు

అమ్మాయిల మిస్సింగ్ ఇలా...

వయసు	మిస్సింగ్	జాడ తెలిసినది
06-14	25	22
15-18	210	170
19-25	272	227
26-40	94	70
41-60	15	10
61 దాటిన వారు	06	03

అబ్బాయిల మిస్సింగ్..

వయసు	మిస్సింగ్	జాడ తెలిసినది
06-14	12	11
15-18	26	23
19-25	41	30
26-40	83	60
41-60	35	24
60 దాటిన వారు	13	03

కొనసాగుతున్న పింఛన్ల పండుగ

- 91.46 శాతం మందికి అందిన పింఛన్



అనంతపురంలో గంగమ్మకు వృద్ధాప్య పింఛన్ అందజేస్తున్న వలంటీర్ రమేష్

అనంతపురం సెంట్రల్: జిల్లాలో పింఛన్ల పండుగ జోరుగా కొనసాగుతోంది. జనవరి నుంచి రూ.2,750కు పింఛన్ పెరగడంపై లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతిహామీనీ సీఎం జగన్ నెరవేరుస్తున్నారు. పింఛన్ పెంపును వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, చేనేత, కల్లుగీత, మత్స్యకారులు నూతన సంవత్సర కానుకగా భావిస్తూ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ జరుగుతోంది. ఆయా నియోజకవర్గాల్లో స్వయంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని పింఛన్‌లు అందజేస్తున్నారు. పింఛన్లు తొలగిస్తున్నారంటూ ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్న క్రమంలో జిల్లాలోనే ఏకంగా 10,143 మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేశారు. ఇప్పటి వరకు 91.46 శాతం మందికి పింఛన్ అందజేశారు. జనవరి నెలకు సంబంధించి 2,79,312 మందికి పింఛన్లు మంజూరు కాగా.. సోమవారం సాయంత్రానికి 2,55,472 మందికి పంపిణీ పూర్తి చేశారు. బుక్కరాయసముద్రం 95.90 శాతం, పెద్దవడుగూరు 95.67, పామిడి అర్బన్ 95.64, అనంతపురం అర్బన్ 95.22, నార్పల 95.22, పుట్లూరు 94.76, అనంతపురం రూరల్ 93.80, ఉరవకొండ 93.61, బెళుగుప్ప 93.37, పామిడి 92.99, శింగనమల 92.93, గుత్తి 92.72, యాడికి 92.45, విడపనకల్లు 92.26 శాతం మందికి పింఛన్లు అందించారు. మిగిలిన అన్ని మండలాల్లోనూ 85 నుంచి 90 శాతం పంపిణీ జరిగిందని డీఆర్‌డీఏ పీడీ నరసింహారెడ్డి తెలిపారు. ఈ నెల ఏడో తేదీ వరకు పింఛన్ల పంపిణీ కొనసాగుతుందన్నారు.

'పోలీసు స్పందన'కు 55 వినతులు

అనంతపురం శ్రీకంఠంసర్కిల్: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీసు స్పందన కార్యక్రమానికి 55 వినతులు అందాయి. నేరుగా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్పను అర్జీదారులు కలసి సమస్య విన్నవించారు. అనంతరం ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ.. అర్జీదారులకు చట్టపరిధిలో పరిష్కారం చూపేలా సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు పాల్గొన్నారు.

అధికారులు జవాబుదారీగా ఉండాలి



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

అనంతపురం అర్బన్: 'స్పందన' అర్జీలను పరిష్కరించే క్రమంలో అధికారులు జవాబుదారీగా ఉండాలని కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన 'స్పందన'లో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, ఆర్డీఓ మధుసూదన్, జెడ్పీ సీఈఓ భాస్కర్ రెడ్డి, ఆన్‌సెట్ సీఈఓ కేశవనాయుడు, డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులుతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వివిధ సమస్యలపై 410 అర్జీలు స్వీకరించారు. అనంతరం అర్జీల పరిష్కారంపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. అర్జీలపై అధికారులు తమ శాఖ సిబ్బందితో రోజూ సమీక్షిస్తూ వంద శాతం పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. ఏ ఒక్క అర్జీ రీ–ఓపెన్ కాకుండా.. వారు సంతృప్తి చెందేలా నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

వినతుల్లో కొన్ని..

గార్లదిన్నె మండల కేంద్రంలోని మైనారిటీ ఆంగ్ల మాధ్యమ రెసిడెన్షియల్ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని మైనార్టీ నాయకులు ఖాజాహుసేన్, సైపుద్దీన్, ఇమామ్, అల్లీపీరా, వలి, బంగారు బాషా, సాదిక్, చాంద్‌బాషా వినతిపత్రం అందజేశారు.

- ఏళ్లగా సాగు చేసుకుంటున్న భూమిలోకి కొందరు దౌర్జన్యంగా వస్తున్నారని నార్పల మండలం నరసాపురం గ్రామానికి చెందిన రాజేశ్వరమ్మ ఫిర్యాదు చేసింది. సర్వే నంబరు 75–3సీలో 3.16 ఎకరాల భూమిని ఏళ్లుగా సాగు చేసుకుంటున్నామన్నారు. కొందరు వ్యక్తులు తమ భూమిలోకి వచ్చి ఇబ్బంది పెడుతున్నారని ఫిర్యాంది.
- తాము ఏళ్లగా సాగుచేసుకుంటున్న భూమిని వేరొకరి పేరున ఆన్‌లైన్ నమోదు చేసి పట్టా, పాసుపుస్తకాలు ఇచ్చారని బ్రహ్మసముద్రం మండలం ఎస్సీ కాలనీకి చెందిన కొల్లక్క ఫిర్యాదు చేసింది. విచారణ జరిపించి న్యాయం చేయాలని కోరింది.

నలుగురు ఎస్ఐల బదిలీ

అనంతపురం శ్రీకంఠంసర్కిల్: జిల్లాలో నలుగురు ఎస్ఐలు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఎస్పీ ఫక్కీరప్ప సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆత్మ కూరు ఎస్ఐ శ్రీనివాసులును స్పెషల్ బ్రాంచ్‌కు, ఆయన స్థానంలో అనంతపురం త్రీటౌన్ ఎస్ఐ రంగడును నియమించారు. రాప్తాడు ఎస్ఐ రాఘవరెడ్డిని స్పెషల్ బ్రాంచ్‌కు, కనగానపల్లి ఎస్ఐ ఆంజనేయులును రాప్తాడుకు బదిలీ చేశారు. కనగాపల్లి ఎస్ఐ స్థానాన్ని భర్తీ చేయాల్సి ఉంది.

'ఆరోగ్య అనంతపురం'తో సుపరిపాలన

- యాప్‌ను ప్రవేశపెట్టిన జిల్లా యంత్రాంగం
- 12 శాఖలతో రూపొందించిన యాప్
- ఫిర్యాదులు, సమస్యలపై ప్రతి వారం సమీక్ష

Aarogya Ananthapuramu

అనంతపురం అర్బన్: ప్రజలకు అవినీతి రహిత, పారదర్శక, జవాబుదారీతనంతో కూడుకున్న సుపరిపాలనను అందించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా 'ఆరోగ్య అనంతపురం' యాప్ ప్రవేశపెట్టింది. ఈ యాప్ యూజర్ ఫ్రెండ్లీ, వేగవంతమైన యాక్సెస్, కచ్చితమైన రీతిలో అభివృద్ధి చేసినట్లు అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇది పూర్తిగా అనంతపురం జిల్లా ప్రజలకు మాత్రమే ఉద్దేశించినది.

12 శాఖలతో యాప్..

జిల్లా యంత్రాంగం వ్యవసాయ, పశు సంవర్ధక, జిల్లా పౌర సరఫరాల కార్యాలయం, డీఆర్‌డీఏ, డ్రగ్ ఇన్‌స్పెక్టర్, విద్య, ఆహార భద్రత, ఆరోగ్యం, ఉద్యానవన, ఐసీడీఎస్, రాష్ట్ర వాణిజ్య పన్నులు, తూనికలు కొలతలు వంటి 12 శాఖలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి 'ఆరోగ్య అనంతపురం' రూపొందించింది. ప్రజలు ఈ శాఖల నుంచి ఎదురయ్యే సమస్యలను, ఫిర్యాదులను యాప్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావచ్చు. వీటిని ప్రతి వారం జాయింట్ కలెక్టర్ స్వయంగా సమీక్షిస్తారు.

యాప్ ఇలా...

యాప్‌లోకి వెళ్లి ఫిర్యాదును లేదా సమస్యను ఎలా నమోదు చేయాలనే వివరాలను అధికార యంత్రాంగం తెలియజేసింది. ప్రతి దశలోనూ నమోదిత వినియోగదారు ఫిర్యాదును ట్రాక్ చేయవచ్చు. ప్రతి ఫిర్యాదుకూ ప్రత్యేక ఐడీ జారీ చేస్తారు.

స్టెప్ 1 : ఎవరైనా తమ మొబైల్ నంబర్, పేరు, ఇతర సాధన వివరాల ద్వారా ముందుగా యాప్‌లో నమోదు చేసుకోవాలి. ఆ తరువాత రిజిష్టర్ యూజర్ కంప్లైంట్ లాడ్జ్ చేయడానికి కొనసాగవచ్చు.

స్టెప్ 2 : డ్రాప్ డౌన్ జాబితా నుంచి సంబంధిత విభాగాన్ని ఎంచుకోవాలి.

స్టెప్ 3 : డ్రాప్ డౌన్ జాబితా నుంచి టైప్ సమస్యను ఎంచుకోవాలి.

స్టెప్ 4 : జియో కో–ఆర్డినేట్ సహాయంతో ఫొటోను అప్‌లోడ్ చేయడం ద్వారా ఫిర్యాదును సమర్పించాలి.

స్టెప్ 5 : ఫిర్యాదును జిల్లాస్థాయిలో సంబంధిత శాఖ పరిష్కరిస్తుంది.

సత్వర సేవలందించడమే లక్ష్యం



ప్రజలకు జవాబుదారీగా ఉంటూ సత్వరం మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంగా ''ఆరోగ్య అనంతపురం'' యాప్‌ను తీసుకొచ్చాము. జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 24న దీనిని ప్రారంభించారు. ఇది అనంతపురం జిల్లా ప్రజలకు మాత్రమే. 12 ప్రభుత్వ శాఖలను యాప్ పరిధిలోకి తీసుకొచ్చారు. యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని వినియోగదారు తన సమస్య, ఫిర్యాదు నమోదు చేయాలి. దీనిని ఆయా శాఖలకు పంపి పరిష్కార చర్యలు తీసుకుంటారు. సమస్యలు, ఫిర్యాదులపై ప్రతి వారం నేనే స్వయంగా సమీక్షిస్తాను.

– కేతన్‌గార్గ్, జాయింట్ కలెక్టర్

స్టెప్ 6 : ఫిర్యాదు జిల్లాస్థాయికి, క్షేత్రస్థాయి అధికారికి పంపిస్తారు.

స్టెప్ 7 : దాఖలు చేసిన స్థాయి అధికారులు విచారణ చేసి ఫిర్యాదును పరిష్కరిస్తారు. (తీసుకున్న చర్యకు సంబంధించి నివేదిక అప్‌లోడ్ చేస్తారు)

క్లుప్తంగా

సెల్‌ఫోన్ల అప్పగింత

అనంతపురం శ్రీకంఠంసర్కిల్: ఏడు రోజుల వ్యవధిలో జిల్లా పోలీసులు 101 సెల్‌ఫోన్లను రికవరీ చేశారు. వీటిని సోమవారం సంబంధీకులకు ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాట్‌బాట్ సేవలు అందుబాటులోకి తెచ్చిన తర్వాత ఇప్పటి వరకూ 4,360 సెల్‌ఫోన్లను రికవరీ చేసి, సంబంధీకులకు అందజేసినట్లు వివరించారు. వీటి విలువ దాదాపు రూ.6.97 కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ నాగేంద్రుడు, టెక్నికల్ విభాగం ఎస్‌ఐ సుధాకర్ యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

లైఫ్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభం

అనంతపురం రూరల్: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్ల లైఫ్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ మొదలైంది. ఈ మేరకు పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెద్దన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి శీలా జయరామప్ప సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. వెరిఫికేషన్‌కు సంబంధించి జిల్లా కేంద్రంలోని ఎన్జీఓ హోంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఫిబ్రవరి 28వ తేదీ లోపు రోజూ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల్లోపు పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనరు తగిన ఆధారాలను అందజేసి, ఆన్‌లైన్ వెరిఫికేషన్‌ను పూర్తి చేసుకోవాలని సూచించారు.

వ్యవసాయ డివిజన్ల విస్తరణ

- ఇప్పటి వరకూ ఉమ్మడి జిల్లా పరిధిలో 11 వ్యవసాయ సబ్ డివిజన్లు
- తాజాగా నియోజకవర్గం కేంద్రంగా ఓ డివిజన్
- గుత్తి సబ్ డివిజన్ గుంతకల్లుకు మార్పు

అనంతపురం అగ్రికల్చర్: పాలనాపరమైన సౌలభ్యం కోసం గతేడాది మార్చి 4న రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్‌వ్యవస్థీకరణ పూర్తి చేయగా... తాజాగా శాసనసభ నియోజకవర్గ కేంద్రంగా వ్యవసాయశాఖ సబ్‌డివిజన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయశాఖ కమిషనరేట్ నుంచి ఉత్తర్వులు అందడంతో ఆ దిశగా సన్నాహక చర్యలు మొదలయ్యాయి. జిల్లాల విభజన నేపథ్యంలో మొత్తం 63 మండలాలను 'అనంత' పరిధిలో 31, కొత్తగా శ్రీసత్యసాయి జిల్లా పరిధిలోకి 32 మండలాలను చేర్చిన విషయం తెలిసిందే. వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ (జేడీఏ) హోదాను జిల్లా వ్యవసాయశాఖ అధికారి (డీఏఓ)గా మార్పు చేశారు.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 14 వ్యవసాయ సబ్‌డివిజన్లు..

ప్రస్తుతం అనంతపురం జిల్లా పరిధిలో అనంతపురం, గుత్తి, తాడిపత్రి, ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం... ఆరు వ్యవసాయ సబ్‌డివిజన్లు ఉండగా... శ్రీసత్యసాయి జిల్లా పరిధిలో ధర్మవరం, హిందూపురం, పెనుకొండ, కదిరి, మడకశిర... ఐదు సబ్‌డివిజన్లు ఉన్నాయి.



అనంతపురం వ్యవసాయ సబ్ డివిజన్ ఏడీ కార్యాలయం

మొత్తం 11 వ్యవసాయ సబ్‌డివిజన్లను అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీఏ) స్థాయి అధికారి పర్యవేక్షిస్తారు. ఇందులో అనంతపురం సబ్ డివిజన్ పరిధిలో ఆరు మండలాలు, గుత్తి డివిజన్‌లో ఐదు, కళ్యాణదుర్గం డివిజన్‌లో ఆరు, రాయదుర్గం డివిజన్‌లో ఐదు, తాడిపత్రి డివిజన్‌లో ఐదు, ఉరవకొండ సబ్ డివిజన్ పరిధిలో నాలుగు, ధర్మవరం సబ్ డివిజన్ కింద ఆరు, హిందూపురం డివిజన్‌లో ఐదు, కదిరి డివిజన్‌లో అత్యధికంగా 10, మడకశిర డివిజన్‌లో ఐదు, పెనుకొండ సబ్ డివిజన్ పరిధిలో ఆరు మండలాలు ఉన్నాయి. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో 11 డివిజన్లు కాస్త 14కు చేరుకోనున్నాయి.

నియోజక వర్గం కేంద్రంగా ఏర్పాటు..

పాలనాపరమైన ఇబ్బందులను అధిగమించడానికి వీలుగా ఇపుడు నియోజక వర్గ కేంద్రంగా ఓ వ్యవసాయ సబ్‌డివిజన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. గతంలో ఒక నియోజక వర్గంలో ఉన్న ఒకట్రెండు మండలాలు మరో నియోజక వర్గ పరిధిలో ఉన్నందున కొన్ని సమస్యలు, ఇబ్బందులు ఎదురవుతున్నట్లు గుర్తించారు. ఉదాహరణకు గుత్తి డివిజన్ పరిధిలో శింగనమల మండలం, అనంతపురం డివిజన్ పరిధిలోకి రాప్తాడు, కూడేరు మండలాలు, పెనుకొండ డివిజన్ పరిధిలోకి పుట్టపర్తి మండలం... ఇలా కొన్ని మండలాలు అటుఇటుగా ఉండడంతో ప్రోటోకాల్, ఇతర సమస్యలు తలెత్తుతున్నందున రాష్ట్ర వ్యాప్తంగా మార్పునకు శ్రీకారం చుట్టారు. దీంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో కొత్తగా శింగనమల, రాప్తాడు, పుట్టపర్తి వ్యవసాయ సబ్ డివిజన్లు ఏర్పాటు కానున్నాయి. అలాగే గుత్తిలో ఉన్న సబ్‌డివిజన్ కార్యాలయాన్ని గుంతకల్లుకు మార్పు చేయనున్నారు. నియోజకవర్గ కేంద్రం శింగనమలలో కాకుండా అందరికీ అందుబాటులో ఉండేలా డివిజన్ కార్యాలయాన్ని నార్పలలో ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. వీటికి ఆయా నియోజక వర్గ ప్రజాప్రతినిధులు ఆమోదం తెలిపినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి త్వరలో అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది.

ఆర్‌బీకేల విభజన..

ఉమ్మడి జిల్లా పరిధిలో 867 రైతు భరోసా కేంద్రాలు ఉండగా ఇందులో అనంతపురం జిల్లా పరిధిలో 451, శ్రీసత్యసాయి జిల్లాలో 416 ఆర్‌బీకేలు ఉన్నాయి. అనంతపురం జిల్లాలో అత్యధికంగా కణేకల్లు మండలంలో 21, తాడిపత్రిలో 19, కళ్యాణదుర్గం, విడపనకల్లులో 18, అనంతపురం, ఉరవకొండలో 17 చొప్పున ఆర్‌బీకేలు ఉండగా... అత్యల్పంగా ఆత్మకూరు, వజ్రకరూరులో 10 చొప్పున ఆర్‌బీకేలు పనిచేస్తున్నాయి. అలాగే శ్రీసత్యసాయి జిల్లా పరిధిలో అత్యధికంగా ముదిగుబ్బలో 21, మడకశిరలో 20, హిందూపురంలో 18, గోరంట్లలో 17 ఉండగా, అతి తక్కువగా గాండ్లపెంటలో 7, అమడగూరులో 9 ఆర్‌బీకేలు ఉన్నాయి.

'స్టాండప్ ఇండియా'ను సద్వినియోగం చేసుకోండి

- కలెక్టర్ నాగలక్ష్మి



వాహనాన్ని అందజేస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

అనంతపురం టౌన్: స్టాండప్ ఇండియా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు కలెక్టర్ నాగలక్ష్మి సూచించారు. స్టాండప్ ఇండియా పథకంలో భాగంగా మంజూరైన రూ.11లక్షలు విలువైన వాహనాన్ని అనంతపురం మండలం అక్కంపల్లి పంచాయతీకి చెందిన మహేంద్రకు సోమవారం ఆమె అందజేశారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. స్టాండప్ ఇండియా, బడుగు వికాసం పథకాలు ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి దోహదపడుతున్నాయన్నారు. ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అర్హులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, ఎస్‌బీఐ బ్యాంక్ రీజనల్ మేనజర్ భాను, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజరావు తదితరులు పాల్గొన్నారు.

తపాలా ఎస్పీగా బాలసత్యనారాయణ

అనంతపురం సిటీ: అనంతపురం డివిజన్ తపాలా ఇన్‌చార్జ్ ఎస్పీగా హిందూపురం తపాలా ఎస్పీ పీవీఎల్ఎన్ బాలసత్యనారాయణకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇప్పటి వరకూ అనంతపురం ఎస్పీగా పని చేసిన నరసప్ప విజయవాడకు బదిలీ అయ్యారు.


రాష్ట్రస్థాయి అంధుల క్రికెట్ పోటీలు ప్రారంభం



తలపడుతున్న అనంతపురం, తిరుపతి జట్లు

అనంతపురం సప్తగిరి సర్కిల్: స్థానిక అనంత క్రీడాగ్రామంతో పాటు నీలం సంజీవరెడ్డి స్టేడియంలో రాష్ట్ర స్థాయి అంధుల క్రికెట్ పోటీలు సోమవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. వివిధ జిల్లాలకు చెందిన మొత్తం 9 జట్లు పాల్గొన్నాయి. అనంత క్రీడాగ్రామంలో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆర్డీటీ డైరెక్టర్ దశరథ్, రాష్ట్ర అంధుల క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి జలంధర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, మాట్లాడారు. సర్ లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఏటా రాష్ట్ర స్థాయి అంధుల క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు. రెండు రోజుల పాటు ఈ పోటీలు ఉంటాయని పేర్కొన్నారు.

రేపటి నుంచి బాబయ్య ఉరుసు





బాబయ్య స్వామి దర్గాను విద్యుత్ దీపాలతో అలకరించిన దృశ్యం, బాబయ్య స్వామి మహాసమాధి

పెనుకొండ: హిందూముస్లిం ఆరాధ్య దైవంగా విరాజిల్లుతున్న పెనుకొండలోని బాబయ్య స్వామి ఉరుసు ఉత్సవాలు ఈ నెల 4న ప్రారంభం కానున్నాయి. స్వామి వారి దర్గాలో రాత్రిపూట బస చేస్తే రోగాలు నయమవుతాయని, ఆ కుటుంబంలో సుఖశాంతులు నెలకొని సంతోషంగా జీవిస్తారన్నది భక్తుల నమ్మకం. బాబయ్య స్వామి గొప్పతనాన్ని చాటిచెప్పేలా ఏటా ఉరుసును పెద్ద ఎత్తున నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలోనే బుధవారం గంధం వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు దర్గా పీఠాధిపతి తాజ్‌బాబా నేతృత్వంలో ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఇప్పటికే దర్గాను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. బుధవారం రాత్రి 10 గంటలకు మొదటి గంధం వేడుకలు పీఠాధిపతి సజ్జద్‌బాబా ఆధ్వర్యంలో ప్రారంభమవుతాయి. అంతకు ముందు సర్వమత సమ్మేళనంలో వివిధ రాష్ట్రాలకు చెందిన మత పెద్దలు పాల్గొని ప్రసంగించనున్నారు. దాదాపు లక్షకు పైగా భక్తులు తరలిరానున్నట్లు అంచనా. 5వ తేదీ దీపారాధన, ఆసే తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

రాజ్యాన్ని వదిలి..

ఇరాన్‌లోని సీస్తాన్‌కు చెందిన సుల్తాన్ సయ్యద్ హుస్సేన్, సయ్యదా బాబా ఫాతిమా దంపతుల హజరత్ బాబా ఫక్రుద్దీన్ రహమతుల్లా అలై (బాబయ్య) 12వ శతాబ్దానికి చెందిన వారు. పెనుకొండకు రాకముందు సీస్తాన్ రాజ్యానికి రాజుగా ఉండేవారు. రాజుగా ఉంటూ ఓ నిరుపేద కుటుంబానికి న్యాయం చేయలేదన్న ఆవేదన ఆయనను కలచి వేసింది. దీంతో రాజ్యాన్ని వదిలి మక్కా, మదీనా, ఆఫ్ఘనిస్తాన్, కాశ్మీర్, గుజరాత్ తదితర ప్రాంతాల మీదుగా కాలినడకన తిరుచునాపల్లికి చేరుకున్నారు. అక్కడే పీర్‌నాథర్ తబ్లే ఆలం బాద్‌షా నతహర్ వలి వద్ద శిష్యుడిగా చేరి ఆధ్యాత్మిక చింతనలో జీవనం సాగించేవారు. ఈ క్రమంలోనే గురువు ఆదేశాల మేరకు తన నివాసాన్ని గుర్తించేందుకు కాలినడకన పెనుకొండకు చేరుకున్నారు. గురువు ఇచ్చిన మిస్వాక్ పుల్ల ఈ ప్రాంతంలో చిగురించడంతో అదే తన నివాసమని గుర్తించి ఇక్కడే ఉంటూ తన దివ్య మహిమలతో భక్తుల మదిలో అవధూతగా చెరగని ముద్ర వేసుకున్నారు. 1295, మే 5న బాబా నిర్యాణం అనంతరం ఇక్కడే మహా సమాధి నిర్మించి నిత్య ప్రార్థనలు సాగిస్తున్నారు.

చంద్రబాబు పబ్లిసిటీ పిచ్చితోనే మరణాలు

- ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి



పింఛన్ లబ్ధిదారులతో ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి

అనంతపురం సప్తగిరి సర్కిల్: చంద్రబాబు పబ్లిసిటీ పిచ్చి రాష్ట్రంలో వరుస మరణాలకు కారణమైందని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి విమర్శించారు. నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పింఛన్లు తొలగిస్తున్నామని ప్రతిపక్షాలు, ఓ వర్గం మీడియా గగ్గోలు పెట్టిందని, కానీ తాము పింఛన్లు తొలగించలేదని స్పష్టం చేశారు. టీడీపీ హయాంలో కంటే ఇప్పుడు రెట్టింపు పింఛన్లు అందిస్తున్నామన్నారు. అనంతపురం నియోజకవర్గ పరిధిలో వెయ్యికి పైగా కొత్త పింఛన్లు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో రాజీవ్‌కాలనీ సర్పంచ్ ఆశాబీ, ఎంపీటీసీ సంధ్య, 48వ డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు పబ్లిసిటీ పిచ్చితో గోదావరి పుష్కరాల్లో 29 మంది ప్రాణాలను బలిగొన్నాడని గుర్తు చేశారు. తాను నిర్వహిస్తున్న సభలకు పెద్ద ఎత్తున ప్రజలు వస్తున్నారని చూపించుకునేందుకు ఇరుకు సందులు ఎంపిక చేసుకుంటున్నాడన్నారు. ఈ క్రమంలో తొక్కిసలాట చోటు చేసుకుని అమాయకులు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా కందుకూరులో 8 మంది మృత్యువాత పడిన ఘటన మరువకముందే గుంటూరులో చంద్రన్న కానుక పంపిణీ పేరుతో మరో మూడు మరణాలకు కారకుడయ్యాడని ఆరోపించారు. ఈ అంశాలను న్యాయస్థానం సుమోటోగా కేసు నమోదు చేసి, బాధ్యుడైన చంద్రబాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

పిచ్చిపట్టి ప్రాణాలు బలిగొంటున్న బాబు

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య



తాడిపత్రి: రాష్ట్రానికి దశమ గ్రహంలా దాపురించిన చంద్రబాబు.. తాను కాలు పెట్టిన ప్రతి చోటా అమాయకుల ప్రాణాలు హరిస్తున్నాడని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య విమర్శించారు. సోమవారం తాడిపత్రిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రచార పిచ్చి పట్టిన బాబు మొన్న కందుకూరులో 8 మందిని, తాజాగా గుంటూరు ముగ్గురిని పొట్టన బెట్టుకున్నాడని విమర్శించారు. చంద్రబాబు వయసు పెద్దదే కానీ, బుద్ధి మాత్రం చిన్నదని విమర్శించారు. సుదీర్ఘ కాలం ముఖ్యమంత్రిగా ఉన్న ఆయన రాష్ట్ర ప్రజలకు చేసిన మేలంటూ ఏదీ లేదన్నారు. సంక్షేమ పాలనతో ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎదుగుదలను ఓర్వలేక అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కొత్తగా 2.31 లక్షల పింఛన్లను మంజూరు చేయడం చంద్రబాబుకు కంటగింపుగా మారిందన్నారు. దీనికి తోడు రూ.2,500 పింఛన్‌ను రూ.2,750కు పెంచడంతో కడుపు మంటతో రగిలిపోతున్నాడన్నారు. వెన్నుపోటు రాజకీయాలకు ఆద్యుడైన చంద్రబాబుని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. రాబోవు ఎన్నికల అనంతరం టీడీపీ కనుమరుగవడం ఖాయమన్నారు.

'కాలవ'కు రాజకీయ సమాధి తప్పదు

- ప్రభుత్వ విప్ కాపు



రాయదుర్గం: రాజకీయాల్లో కుట్రలు, కుతంత్రాలకు మారుపేరుగా ఉన్న టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులుకు 2024 ఎన్నికల తర్వాత ప్రజలు రాజకీయ సమాధి కట్టడం ఖాయమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం ఆయన వర్చువల్ విధానంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో టీడీపీ వెంటిలేటర్‌పై ఉందన్నారు. తుప్పు, పప్పు నాయుడుతో పాటు రాయదుర్గంలో కాలవకు ఘోర పరాజయం తప్పదన్నారు. 2009 నుండి 2019 వరకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా తానే ఉన్నానని, వరుసగా అభ్యర్థులను మార్చిన నీచ సంస్కృతి టీడీపీదని గుర్తు చేశారు. సొంత సామాజిక వర్గంతో పాటు పార్టీలోనూ కాలవకు వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. దీంతో ఒత్తిడికి లోనై పిచ్చి కూతలు కూసే స్థితికి దిగజారిపోయాడన్నారు. 2024 ఎన్నికల్లో టికెట్ ఎక్కడిస్తారో కూడా తెలియని పరిస్థితి కాలవదన్నారు. టీడీపీ నాయకులు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయాన్ని అడ్డుకోలేరన్నారు.

బాబు పబ్లిసిటీ పిచ్చి అమాయకుల ప్రాణాలను బలిగొంటోందని అన్నారు. కావాలనే ఇరుకు సందుల్లో సభలు నిర్వహిస్తూ, జనం ఎక్కువగా హాజరైనట్లు చూపించేందుకు బాబు తాపత్రయ పడుతున్నాడన్నారు. ఈ క్రమంలోనే తొక్కిసలాట చోటుచేసుకుని అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటి క్రూరమైన మనస్తత్వం కలిగిన చంద్రబాబుపై హత్య కేసులు నమోదు చేసి జైలుకు పంపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు గోదావరి పుష్కరాల్లో పబ్లిసిటీ కోసం వీఐపీ ఘాట్ వదిలి సామాన్యుల ఘాట్ వద్దకు చేరడంతోనే తొక్కిసలాట జరిగి 29 మంది మృత్యువాతపడ్డారని గుర్తు చేశారు. వారం క్రితం నెల్లూరు జిల్లా కందుకూరులో 8 మంది మృతి చెందిన ఘటన మరిచిపోక ముందే తాజాగా గుంటూరు తొక్కిసలాటలో ముగ్గురు మహిళలు మృతి చెందడం బాధాకరమన్నారు. తాను కాలు పెట్టిన ప్రతి చోటా అమాయకులు ప్రాణాలను బాబు హరిస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. బాబు సభలకు ఎవరూ హాజరు కాకుండా ఉండడమే మంచిదన్నారు.

కమనీయం... కల్యాణం

కొత్తచెరువు: ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలం చెన్నకేశవపురంలో లక్ష్మీచెన్నకేశవ స్వామి కల్యాణోత్సవాన్ని ఆలయ ధర్మకర్తలు ఉషారాణి, చెన్నారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో సోమవారం నేత్రపర్వంగా నిర్వహించారు. ఏటా ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని మూడు రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా మూడు రోజులుగా విశేష హోమాలు, ప్రత్యేక పూజలు పెద్ద ఎత్తున సాగాయి. సోమవారం ఉత్తర ద్వార గుండా శ్రీవారిని దర్శించుకునేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఉదయం 9 గంటలకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఉత్సవ మూర్తులను అధిష్టింపజేసి, వేద మంత్రోచ్చారణల నడుమ కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను ధర్మకర్తలు సమర్పించారు. ఉత్సవానికి ఉమ్మడి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రావడంతో చెన్నకేశవపురం జనసంద్రమైంది. భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. సాయంత్రం గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఉత్సవాల్లో కలెక్టర్ బసంత్‌కుమార్, ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్, ఏఎస్పీ రామకృష్ణప్రసాద్, ఎస్‌బీ డీఎస్పీ ఉమామహేశ్వరరెడ్డి, స్థానిక ప్రముఖుడు మల్లికార్జునరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





కొత్తచెరువులో లక్ష్మీచెన్నకేశవ స్వామి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న ఆలయ ధర్మకర్తలు, వైకుంఠ ద్వారా దర్శనానికి బారులు తీరిన భక్తులు

క్లుప్తంగా

రోడ్డు సర్వే చేయించాలి

అనంతపురం క్రైం: 39వ డివిజన్ 57వ సచివాలయం పరిధిలోని వడ్డే కాలనీలో రోడ్డు సర్వే చేయించాలని డివిజన్ కార్పొరేటర్ చింతకుంట సుశీలమ్మ, వైఎస్సార్ సీపీ నాయకుడు చింతకుంట మధు, రఫీ మేయర్ వసీంను కోరారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎన్‌హెచ్ 44 సర్వీస్ రోడ్డును కలుపుతూ 33 అడుగుల రోడ్డు ఉందని, అయితే కాలనీలో కొందరు కాలువను సైతం ఆక్రమించి, అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో రోడ్డు నిర్మాణం జాప్యం జరుగుతోందన్నారు. 11వ డివిజన్‌కు చెందిన మహబూబ్‌బీ పింఛన్ మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, డిప్యూటీ కమిషనర్ సావిత్రి, ఎస్‌ఈ నాగమోహన్, కార్పొరేటర్లు టీవీ చంద్రమోహన్‌రెడ్డి, సైపుల్లాబేగ్, నాయకులు రామచంద్ర, పాల్గొన్నారు.

ఆవోపా క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం కల్చరల్: ఆవోపా (ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సోమవారం స్థానిక రాజురోడ్డులోని ఆవోపా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆవోపా అధ్యక్షుడు జనార్దన, సెక్రటరీ సత్రసాల మంజునాథ్ తదితరులు మాట్లాడారు. ఆవోపా ద్వారా సేవా కార్యక్రమాలను పెంచాలని తీర్మానించారు.

తపాలా శాఖ సేవలు అమోఘం

అనంతపురం సిటీ: తపాలా శాఖ సేవలు అమోఘమని మాజీ ఎంపీ కేఎం సైపుల్లా అన్నారు. జీడీఎస్ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన కొత్త క్యాలెండర్‌ను ఆ శాఖ డివిజన్ కార్యదర్శి కృష్ణయ్యతో కలిసి గాంధీబజారు సబ్ పోస్టాఫీసులో నిర్వహించిన కార్యక్రమంలో సోమవారం ఆవిష్కరించారు. అనంతరం జీడీఎస్ నుంచి పోస్ట్‌మెన్లుగా పదోన్నతి పొందిన 9 మందిని యూనియన్ ఆధ్వర్యంలో ఆయన్ను సన్మానించారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు నాగేశ్వరరెడ్డి, శ్రీరాములు నాయక్, చాంద్‌బాషా, రాజేశ్వరి, రమేశ్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వరి పంటకోత ప్రయోగాలు



పంటకోత ప్రయోగాలను పరిశీలిస్తున్న డీఏఓ

రాప్తాడురూరల్: అనంతపురం రూరల్ మండలం తాటిచెర్లలో పంట కోత ప్రయోగానికి పర్యవేక్షణ అధికారి, డీఏఓ చంద్రానాయక్ ఆధ్వర్యంలో వరి పంటకోత ప్రయోగాలు సోమవారం చేపట్టారు. 237 సర్వే నంబర్ భాస్కర్ రెడ్డి పొలంలో 5+5 సైజులో పంట కోత ప్రయోగం చేశారు. 16.100 గ్రాముల దిగుబడి వచ్చింది. ఈ ప్రకారం ఎకరాకు 28 క్వింటాలు దిగుబడి వస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రసాద్, ఏఎస్‌ఓ కళ్యాణి, వీహెచ్‌ఏ లోకేశ్వరి, రిలయన్స్ ప్రతినిధులు ఇస్మాయిల్, మోహన్, గ్రామ అగ్రీ అడ్వైజర్ బోర్డ్ మెంబర్ రవీంద్రరెడ్డి పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

రాప్తాడు: గ్రామీణ ప్రాంతాల్లో మొక్కలు పెంచాలని ఎస్‌వీఐటీ కళాశాల కరస్పాండెంట్ వీబీఆర్ శర్మ పేర్కొన్నారు. సోమవారం మరూరు గ్రామంలో ఎస్‌వీఐటీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగంగా మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణపై ర్యాలీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు పసుపుల హేమావతి, సర్పంచు ప్రభావతి, వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ మండల కన్వీనర్ నారాయణ స్వామి, చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నపూస రవీంద్రారెడ్డి, సీఈఓ ఆనంద్ కుమార్, ప్రిన్సిపాల్ టి.సూర్యశేఖర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు నాయక్, పీడీ రమేష్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం



భాస్కర్ మృతదేహానికి నివాళి అర్పిస్తున్న రాజశేఖర్‌రెడ్డి

ఆత్మకూరు: తోపుదుర్తికి చెందిన తలారి భాస్కర్ బెంగళూర్‌లో చికిత్స పొందుతూ అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతిచెందాడు. వైఎస్సార్‌సీపీ నేత తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి సోమవారం తోపుదుర్తి గ్రామానికి చేరుకొని తలారి భాస్కర్ మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించాడు.

25 మందికి షోకాజ్

అనంతపురం క్రైం: విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన నగరపాలక సంస్థలోని 25 మంది ఉద్యోగులకు సంస్థ అదనపు కమిషనర్ రమణారెడ్డి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సోమవారం మధ్యాహ్నం నగరపాలక సంస్థలోని పలు విభాగాలను ఆయన తనిఖీ చేశారు. ఆయా విభాగాల్లో సూపరింటెండెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు కనిపించలేదు. హాజరు పట్టికను పరిశీలించారు. సూపరింటెండెంట్లు విజయ్‌కుమార్, ఖయ్యూం, దేవశంకర్, సీనియర్ అసిస్టెంట్లు సుగుణ, సునీల్, అరుణమ్మ, బాలాజీ, పెద్దక్క, కుళ్లాయప్ప, నారాయణస్వామి, జూనియర్ అసిస్టెంట్లు మహేష్, రఘునాథరెడ్డి, వెంకటేశ్వర్లు, సావిత్రమ్మ, సందీప్ చౌతా తదితరులు ఉన్నారు.



పూజలందుకున్న కోదండరాముడు



మొదటిరోడ్డు సీతారామలక్ష్మణులు



పాతూరు చెన్నకేశవస్వామి దర్శనానికి బారులుదీరిన భక్తులు



బాలయోగి ఆశ్రమంలో పూజలందుకున్న వేంకటేశ్వరుడు



రాప్తాడులో పూజలందుకుంటున్న పండమేటిరాయుడు

ఉత్తరద్వార దర్శనం.. సకల పాప హరణం

అనంతపురం కల్చరల్: పవిత్ర ధనుర్మాసంలో వచ్చిన ముక్కోటి ఏకాదశి నాడు జనసంద్రంగా మారింది. అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు విశేష పూజలు అందుకున్నాడు. తెల్లవారుజామున నుంచే భక్తులు క్యూలో నిలిచి, శ్రీవారిని దర్శించుకున్నారు. వాడవాడలా శ్రీమహా విష్ణువు షోడసోపచారాలందుకున్నాడు. పాతూరులోని ప్రాచీన చెన్నకేశవస్వామి ఆలయం, రామనగర్, ఆర్‌ఎఫ్ రోడ్‌లోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రీ బాలయోగి ఆశ్రమం, హౌసింగ్ బోర్డు అభయాంజనేయ స్వామి ఆలయం, పాతూరు, కొత్తూరు వాసవీకన్యకా పరమేశ్వరి ఆలయం, తపోవనంలో గోదా రంగనాథుల ఆలయంలో ఏకాదశి పూజలు జరిగాయి. స్థానిక శ్రీనివాస నగర్‌లోని బాలాజీ మందిరంలో, పాతూరు చెన్నకేశవస్వామి ఆలయంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కరరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పూజల్లో పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విష్ణు సహస్రనామ పారాయణం : స్థానిక రెవెన్యూ కాలనీలోని కోదండరామాలయంలో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. విశ్వహిందూ పరిషత్ మహిళావిభాగం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం చిన్మయామిషన్ ఆత్మవిదానంద సరస్వతి స్వామీజీ ప్రారంభించారు. కోదండరామ స్వామికి చేసిన ప్రత్యేక పుష్పాలంకారం ఆకట్టుకుంది.



రాప్తాడు: మౌనగిరి క్షేత్రంలో క్యూలో భక్తులు

అనంతపురం సిటీ: అనంతపురం పాతూరులోని చెన్నకేశవస్వామి ఆలయంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ సోమవారం దర్శించుకున్నారు. జిల్లా ప్రజలందరిపై స్వామి వారి చల్లగా చూడాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పూజలు చేశారు.

రాప్తాడు: మండలంలోని ఆలయాలు వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని భక్తులతో కిటకిటలాడాయి. రాప్తాడులో లక్ష్మీ పండమేటి వేంకటరమణ స్వామి, ప్రసన్నాయపల్లి పంచాయతీలోని చిన్మయ నగర్‌లో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో పూజలు జరిగాయి. హంపాపురంలోని మౌనగిరిక్షేత్రంలోని 39 అడుగుల ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అన్నదానం చేశారు.

రామగిరి: మండలంలోని పేరూరు, పెద్దకొండాపురం, ఎంసీపల్లి, నసనకోట, మాదాపురం, రామగిరి, పోలేపల్లి, కుంటిమద్ది, గంతిమర్రి పంచాయతీల్లోని గ్రామాల్లోని ఆలయాల్లో మహిళలు పెద్ద ఎత్తున పూజల్లో పాల్గొన్నారు. గంగంపల్లి సమీపంలోని తిరుమల దేవర ఆలయం వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి కల్యాణోత్సవాన్ని జరిపించి, ఉత్తర ద్వార దర్శనం చేయించారు.

ఆత్మకూరు: మండల వ్యాప్తంగా ఆలయాల్లో సోమవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆత్మకూరులోని ఆంజనేయ స్వామి ఆలయంలో వెంకటేశ్వర స్వామికి, వేపచెర్ల కొండపై వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేశారు.



స్వామి వారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



రాప్తాడు: లక్ష్మీపండమేటి వేంకటరమణ స్వామి ఆలయంలో అన్నదానం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు





చెన్నకేశవస్వామిని దర్శించుకుంటున్న జెడ్పీచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, భక్తులు



ఆర్‌ఎఫ్ రోడ్డులోని వెంకటేశ్వరస్వామి దర్శనానికి క్యూలో నిల్చున్న భక్తులు



వెంకటేశ్వరస్వామి దర్శనానికి బారులుదీరిన భక్తులు

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

• ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సప్తగిరి సర్కిల్: తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నంతకాలం సంక్షేమ పథకాలను ఆగవని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజా సంక్షేమానికే పెద్ద పీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చినట్లు తెలిపారు. సోమవారం సాయంత్రం స్థానిక 46వ డివిజన్‌లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, స్థానిక కార్పొరేటర్ రాజేశ్వరి, కన్వీనర్ దాదాఖలందర్‌తో కలిసి నిర్వహించారు. ఒకటో తేదీనే పింఛన్లు : గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో పింఛన్ పొందేందుకు అనేక వ్యయప్రయాసాలు పడాల్సివచ్చేదని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఒకటోతేదీ వచ్చిందంటే ఉదయమే లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల్లో తమ ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉందన్నారు. ప్రతిపక్షాలు సంక్షేమాభివృద్ధిని చూసి ఓర్వలేక ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాయన్నారు.



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

సేవ చేయడం కోసం వచ్చాం: సచివాలయ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, వలంటీర్లు, నాతో సహా ప్రతి ఒక్కరం తమకు ప్రజలు అందించిన అధికారాన్ని చలాయించేందుకు రాలేదని, సేవ చేసేందుకు వచ్చామని గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు ఇళ్ల ముంగిటకే పథకాలు అందించాలనే ఉద్దేశంతో తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. 46వ డివిజన్ పరిధిలో ప్రధాన సమస్యలను ప్రజల నుంచి స్వీకరించారు. కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు గౌస్‌బేగ్, శ్రీనివాసులు, శ్రీదేవి, ఆలమూరు శ్రీనివాసరెడ్డి, చామలూరు రాజగోపాల్, రిలాక్స్ నాగరాజు, గోగుల పుల్లయ్య, కార్పొరేటర్లు ఇసాక్, సైపుల్లాబేగ్, చంద్రమోహన్‌రెడ్డి, రహంతుల్లా, శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నాయకులు రాధాయాదవ్, కృష్ణవేణి, భారతి, ఆసిఫ్, దాదు, గంగాధర్, రామచంద్ర, జావిద్, కృష్ణం రఘు, మల్లెల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీ పురోగతికి సమష్టి సహకారం

అనంతపురం: జేఎన్‌టీయూ అనంతపురం పురోగతికి సమష్టిగా కృషి చేద్దామని వీసీ ప్రొఫెసర్ జింకా రంగజనార్ధన అన్నారు. జేఎన్‌టీయూ అనంతపురం పాలకభవనంలో సోమవారం జేఎన్‌టీయూ అనంతపురం 2023 వార్షిక క్యాలెండర్, ప్లానర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమానికి వీసీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్ఐఆర్ఎఫ్ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్)లో గణనీయమైన ర్యాంకు దక్కేలా ప్రతి ఉద్యోగి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూ అనంతపురం రెక్టార్ ప్రొఫెసర్ ఎం. విజయకుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సి.శశిధర్, ఓఎస్డీటూ వీసీ ప్రొఫెసర్ ఓ.దేవన్న, డీఏపీ ప్రొఫెసర్ వి. సుమలత, డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్స్ ప్రొఫెసర్ ఈ.కేశవ రెడ్డి, ఓటీపీఆర్ఐ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.దుర్గాప్రసాద్, పులివెందుల కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎంఎస్ రాజు, జేఎన్‌టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.సుజాత, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్. భవానీ, తదితరులు పాల్గొన్నారు.



జేఎన్‌టీయూలో 2023 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ రంగజనార్ధన

-జేఎన్‌టీయూ అనంతపురం అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల వార్షిక క్యాలెండర్–2023ను వీసీ ప్రొఫెసర్ జింకా రంగజనార్ధన ఆవిష్కరించారు. అవుట్‌సోర్సింగ్ సంఘం అధ్యక్షుడు శిరీష్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ డి. వెంకట్రాముడు, ఉపాధ్యక్షుడు కృష్ణయ్య, ఈసీ మెంబర్లు ఎం. రమణ, మధుసూదన్ రెడ్డి, పవన్‌కుమార్, లక్ష్మీదేవి, శశికళ, చిన్న ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వినతినీ ప్రత్యేక రిజిష్టర్‌లో నమోదు చేయాలి

రాప్తాడురూరల్: గ్రీవెన్స్‌కు వచ్చే ప్రతి సమస్యనూ ప్రత్యేక రిజిష్టరులో నమోదు చేయాలని తహసీల్దార్ శ్రీధర్‌మూర్తి తెలిపారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి గ్రీవెన్స్ నిర్వహించారు. మండల వ్యాప్తంగా వివిధ సమస్యలపై తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రాలు అందజేశారు. గడువులోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొందరు అర్జీదారులు ప్రతివారం వచ్చి అర్జీ ఇస్తున్నారన్నారు. తమ పరిధిలో పరిష్కారం కాదని చెప్పినా వినకుండా వస్తున్నారన్నారు. సమయం వృథాతో పాటు ఇక్కడికి వచ్చి వెళ్లేందుకు డబ్బులు కూడా ఖర్చవుతుంటాయన్నారు. అర్జీ ఇచ్చిన వెంటనే తమ పరిధిలో పరిష్కారమయ్యే వాటిని గడువులోపు పరిష్కరిస్తామని చెబుతున్నామన్నారు.



అర్జీలు పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీధరమూర్తి

కార్యక్రమంలో పంచాయతీరాజ్ జేఈ శ్రీనివాసరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ ఆంజనేయులు, ఎంఈఓ వెంకటస్వామి, ఏఈఓ ప్రసాద్, ఎంపీడీఓ కార్యాలయ ఏఓ వెంకటాచలపతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతోనే బహుళ ప్రయోజనాలు

రాప్తాడు: పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయని ప్రకృతి వ్యవసాయ డీపీఎం లక్ష్మానాయక్ రైతులకు సూచించారు. సోమవారం గాండ్లపర్తి, జి.కొత్తపల్లి గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంతో సాగు చేసిన పంటలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో పెట్టుబడి ఖర్చు ఆదా అవుతుందన్నారు. తక్కువ పెట్టుబడితో మంచి లాభాలు, నాణ్యమైన దిగుబడులు సాధించాలంటే ప్రకృతి వ్యవసాయమే ఉత్తమమైనదన్నారు. ప్రకృతి వ్యవసాయంలో ఒక్క బస్తా రసాయన ఎరువు వాడకుండా, ఎలాంటి పురుగు మందులు పిచికారీ చేయకుండా మంచి దిగుబడులు సాధించొచ్చన్నారు. జి.కొత్తపల్లిలో గోవింద్ రెడ్డి సాగు చేసిన డ్రాగన్ ఫ్రూట్స్ పంటను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ఏఓ ప్రవీణ్‌కుమార్, ఎస్ఆర్పీ నరేంద్ర కుమార్, పీఆర్పీ దేవి, ఎంపీడీఓ నళినాక్షి, ఐసీఆర్‌పీఎస్ ఓబులపతి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.



జి.కొత్తపల్లిలో డ్రాగన్ ఫ్రూట్స్ పంటను పరిశీలిస్తున్న డీపీఎం లక్ష్మానాయక్

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ఆత్మకూరు: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ సుబ్బర హేమలత తెలిపారు. సోమవారం మండలంలోని పి.యాలేరులో వైస్ ఎంపీపీ నీలిమ, సర్పంచ్ ఆరోగ్యంరెడ్డి, ఎంపీడీఓ కొండన్న ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. గ్రామంలో జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి మంజూరైన మురుగు కాలువల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం లక్ష్మీనరసింహ రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం కోసం మంజూరైన కలెక్షన్ సెంటర్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి దుబ్బ చంద్రశేఖర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ బాలపోతన్న, బాలస్వామిరెడ్డి, పంచాయతీ సెక్రటరీ ఖాదర్‌వలి తదితరులు పాల్గొన్నారు.

5న అనంత వెంకటరెడ్డి వర్ధంతి

అనంతపురం సప్తగిరి సర్కిల్: ఈ నెల 5న అనంత వెంకటరెడ్డి 23వ వర్ధంతి నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. స్థానిక ప్రభుత్వ సర్వజనాస్పత్రి వద్ద ఉదయం 9.30 గంటలకు వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించనున్నారు. అనంతరం బుక్కరాయసముద్రం మండలంలోని రోటరీపురం వద్ద ఉన్న అనంత వెంకటరెడ్డి ఘాట్ వద్ద వర్ధంతి కార్యక్రమం ఉంటుందన్నారు.

పేదల సంక్షేమానికి పెద్దపీట

రాప్తాడురూరల్: పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కందుకూరు సర్పంచ్ ప్రశాంత్ కుమార్, వైఎస్సార్‌సీపీ అనంతపురం రూరల్ మండల కన్వీనర్ దుగుమర్రి గోవిందరెడ్డి అన్నారు. సోమవారం కందుకూరు పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. పంచాయతీ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం పంచాయతీకి మంజూరైన 40 కొత్త పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు రేవతిపెద్దప్ప, ఉప సర్పంచ్ ఓబులేసు, వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గోవర్దన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నరసింహారెడ్డి, పరమేశ్వరరెడ్డి, పాల్గొన్నారు. కక్కలపల్లి పంచాయతీ కార్యాలయంలో గ్రామసభలో అభివృద్ధి పనులపై చర్చించారు. ఽ 20 కొత్త పింఛన్లను సర్పంచ్ గార్లదిన్నె కృష్ణయ్య పంపిణీ చేశారు. రూరల్ మండలం వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లోనూ గ్రామసభలు ఏర్పాటు చేశారు. పాపంపేటలోసభలో ఎంపీపీ గుజ్జల వరలక్ష్మి, ఈఓఆర్డీ అలివేలమ్మ, ఎ.నారాయణపురం పంచాయతీ కార్యదర్శి అశోక్, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఏసీపీ శ్రీనివాసులరెడ్డి దీర్ఘకాలిక సెలవు

అనంతపురం క్రైం: నగరపాలక సంస్థలోని టౌన్ ప్లానింగ్ విభాగం అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసీపీ)-1 శ్రీనివాసులు రెడ్డి దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. ఈ నెల 2 నుంచి 16 వరకు ఆయన ఈఎల్(ఎర్న్ లీవ్) పెట్టారు.ఆయన స్థానంలో ఏసీపీ - 2 సువర్ణ ఇన్‌చార్జ్ ఏసీపీ- 1గా కొనసాగుతారు. నగరపాలక సంస్థ కమిషనర్ కే భాగ్యలక్ష్మి ఒక్క రోజు (సోమవారం) సెలవుపై వెళ్లారు. మంగళవారం తిరిగి విధుల్లోకి చేరతారు.

వ్యక్తి మృతి

ఆత్మకూరు: ఆత్మకూరుకు చెందిన వెంకట శివారెడ్డి (47) చికిత్స పొందుతూ ఆస్పత్రిలో ఆదివారం రాత్రి మృతిచెందినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. వెంకటశివారెడ్డి ఆదివారం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరణించాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

అనంతపురం రూరల్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ నాయకులు మల్లెల వేణుగోపాల్ పేర్కొన్నారు. సోమవారం ఏ నారాయణపురం పంచాయతీ పరిధిలోని స్టాలిన్‌నగర్ పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. వీఆర్‌ఓ వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

అనంతపురం అర్బన్: సమస్యలు పరిష్కరించాలని ఏఐయూటీయూసీ ఆధ్వర్యంలో పంచాయతీ స్వచ్ఛభారత్ పారిశుధ్య కార్మికులు సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఎస్‌యూసీఐ జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర, ఏఐయూటీయూసీ జిల్లా కార్యదర్శి అశోక్, నగర కార్యదర్శి కిశోర్, నాయకుడు నాగముత్యాలు మాట్లాడారు. స్వచ్ఛభారత్ పారిశుద్ధ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు. అనంతరం స్పందనలో కలెక్టర్ నాగలక్ష్మికి నాయకులు వినతిపత్రం అందజేశారు.

రేపు నసనకోట ముత్యాలమ్మ ఆలయ వార్షికోత్సవం

అనంతపురం కల్చరల్: నగరంలోని రంగస్వామినగర్‌లో వెలసిన నసనకోట ముత్యాలమ్మ ఆలయ 21వ వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 4న వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ ప్రతినిధి సరళానారాయణస్వామి సోమవారం తెలిపారు. హోమాలు, అమ్మవారికి అభిషేకాలు, అలంకార సేవలతో పాటు అన్నప్రసాద వితరణ ఉంటుందని పేర్కొన్నారు.

జిల్లా శాప్ లీగ్ అథ్లెట్ల ఎంపిక

అనంతపురం సప్తగిరి సర్కిల్: రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(శాప్) ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీన కర్నూలులో ప్రారంభమయ్యే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీల్లో పాల్గొనే జిల్లా క్రీడాకారుల ఎంపిక ప్రక్రియను సోమవారం అనంతపురంలోని నీలం సంజీవరెడ్డి స్టేడియంలో చేపట్టారు. ఎంపికలను జిల్లా చీఫ్ కోచ్ వెంకటరమణ, ఏజీఎస్ పాఠశాల కరస్పాండెంట్ సల్మాన్‌రాజ్, కోచ్‌లు మంజుల, ప్రతాప్, అనిల్‌కుమార్, సంధ్య పర్యవేక్షించారు.

ఎంపికైన క్రీడాకారులు వీరే : విభాగం పురుషులు మహిళలు 100 మీటర్ల పరుగురవీంద్ర, షోయబ్ అబ్దుల్లా, ఫణీంద్ర విజయలక్ష్మి, యశస్విని, రజని 400 మీటర్ల పరుగు మంజునాథ్, ఫణీంద్ర, మణికంఠముబీనా, పావని, అక్షయ, 1500 మీటర్ల పరుగుమహీంద్ర, భరత్‌కుమార్, రుషిల్ అఖిల, పావని, రేఖారెడ్డి లాంగ్ జంప్‌రవీంద్ర, గోపీకృష్ణ, సంతోష్ బృంద, పావని, ముబీనా షాట్‌పుట్ మణికంఠ, సోమనాథ రెడ్డి, జయచంద్ర అనిల, మౌన, రాజశ్రీ